# వేదశాస్త్రాల సంక్షిప్త పరిచయం



సంకలనం

**డా॥ రేమెళ్ళ అవధానులు**

శ్రీ వేద భారతి

# వేదశాస్త్రాల సంక్షిప్త పరిచయం

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | వేదాలు - పారిభాషిక పదాలు | 1 |
| 2. | వేదాలు - మన అవసరాలు | 4 |
| 3. | వేదాలు - ఉదాత్త భావనలు | 7 |
| 4. | ఋషులు, గురువులు | 9 |
| 5. | సనాతన ధర్మం | 12 |
| 6. | ప్రస్థానత్రయం, ఉపనిషత్తులు | 16 |
| 7. | వేదాల ఆవిర్భావము, వేదశబ్దం నిర్వచనాలు | 19 |
| 8. | వేదశాఖలు | 26 |
| 9. | వేదాలు - నిర్మాణ భాగాలు | 32 |
| 10. | వేదాల వివరాలు - సంక్షిప్తంగా | 36 |
| 11. | శాస్త్రాల వివరాలు సంక్షిప్తంగా | 40 |
| 12. | విద్యలు - వివరాలు | 45 |
| 13. | వేదశాస్త్రాలు - ఆధునిక విజ్ఞానం | 49 |
| 14. | స్వరాలు - పాఠాలు | 52 |
| 15. | వేదాలు - విదేశీయులు | 53 |
| 16. | అధ్యయనం - పరిశోధన - ఆవశ్యకత | 56 |

17. వేద పరిరక్షణ – మన కర్తవ్యం 60

**మొదటి భాగం:** వేద వాఙ్మయము 61

**రెండవ భాగం:** వేద విద్యకు ప్రమాదాలు 64

**మూడవ భాగం:** పరిష్కార మార్గాలు, చేస్తున్న ప్రయత్నాలు 66
(తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన అనేక పథకాలు,
శ్రీ వేదభారతి కంప్యూటర్ ప్రయత్నాలు,
మిగతా సంస్థల ప్రయత్నాలు)

**అభ్యర్థన** 71

# 1. వేదాలు - పారిభాషిక పదాలు

**1. ప్ర. వేదం అంటే ఏమిటి ?**

స. వేదం అంటే జ్ఞానం అని అర్థం.

***ఉదాహరణ :*** ఋగ్వేదం, యజుర్వేదం మొ॥

**2. ప్ర. శాస్త్రం అంటే ఏమిటి ?**

స. 1. శాస్త్రం అంటే శాసించేది అని అర్థం.

2. పవిత్రమైన సిద్ధాంతాన్ని వివరించే గ్రంథాన్ని శాస్త్రం అంటారు.

***ఉదాహరణ :*** వేదాంత శాస్త్రం, వ్యాకరణ శాస్త్రం, జ్యోతిశ్శాస్త్రం మొ॥

**3. ప్ర. పురాణం అంటే ఏమిటి ?**

స. 1. అతిప్రాచీనమైనదయినప్పటికి, నవీనంగా కనిపించేది, అనగా, అన్ని కాలాలకు ఉపయోగపడేది అని అర్థం.

***వ్యుత్పత్తి :*** పురా అపి నవమ్ ।

***ఉదాహరణ :*** వాయు పురాణం, స్కాంద పురాణం మొ॥

2. 5 లక్షణములతో కూడిన కథలను వర్ణించే గ్రంథాన్ని పురాణం అంటారు.

***వచనం :*** సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణిచ ।
వంశానుచరితం చేతి పురాణం పంచలక్షణమ్॥

(సృష్టి, అవాంతర సృష్టి / ప్రళయం, రాజవంశం, మన్వంతరము, రాజవంశములకు చెందిన చరిత్ర)

## 2. వేదాలు - మన అవసరాలు

**12. ప్ర. వేదాల అవసరం మనకేమిటి ?**

స. జీవించడానికి గాలి, నీరు ఎంత అవసరమో,మనం చాలా ఆనందంగా జీవించడానికి వేదాలు అంత అవసరం.

**13. ప్ర. వేదాల్లో ఏమున్నాయి ?**

స. 1. లౌకికమైన సుఖసంతోషాలను పొందడానికి కావలసిన అనేకమైన ఉపాయాలున్నాయి.

2. దేవతల అనుగ్రహం పొందడానికి కావలసిన అనేకమైన ఉపాసనలున్నాయి.

3. జీవన పరమార్థమైన మోక్షాన్ని పొందడానికి కావలసిన అనేకమైన వచనాలు ఉన్నాయి.

4. ఆధునిక శాస్త్రీయ సాంకేతిక రంగాలకు చెందిన అనేక సూత్రాలు ఉన్నాయి.

5. ఇంకా ఎన్నెన్నో !

**14. ప్ర. మన కోరికలు తీరడానికి వేదాలు ఏ విధంగా ఉపయోగపడతాయి ?**

స. ప్రతిజీవి ఎప్పుడూ కోరుకునేది ఆనందం. దాన్ని పొందడానికి ఇష్టప్రాప్తి, అనిష్ట పరిహారాల కోసం ప్రయత్నిస్తాడు.

1) ఇష్టప్రాప్తి - తనకు కావల్సిన వస్తువులను సంపాదించుకోవడానికి ప్రయత్నం చేస్తాడు.

# 4. ఋషులు, గురువులు

**20. ప్ర. ఋషులు అంటే ఎవరు ?**

స. వేద మంత్రాలను దర్శించిన వారిని ఋషులు అంటారు.

***ఉదాహరణ:*** వసిష్ఠుడు, విశ్వామిత్రుడు మొ॥

**21. ప్ర. వసిష్ఠుని విశిష్టతను తెలియజేసే వచనం ఏమిటి?**

స. ఏ రంగములోనైనా అతి విశిష్టుడుగా కావాలని కోరుకునే సందర్భంలో "వసిష్ఠుడుగా అవుగాక" అని ఆశీర్వదిస్తారు.

***వచనం:*** వసిష్ఠః సమానానాం భవతి

(సమాన స్థాయి ఉన్నవారిలో వసిష్ఠుడు అగును)

**22. ప్ర. వేద మంత్రాలను మహర్షులు ఏ విధంగా దర్శించారు?**

స. సృష్టి ప్రారంభ సమయంలో ఋషులు తపస్సు చేసుకుంటూ, ఇంద్రియాలకు అతీతమయిన విధంగా, అంటే, దేశాన్ని (స్పేస్), కాలాన్ని (టైమ్)ను అధిగమించి, సమాధి స్థితిలో ఉన్నప్పుడు వారు ధర్మాలను వేదవాక్యాల రూపంలో దర్శించారు.

**23. ప్ర. ఋషులను గూర్చి నిరుక్త శాస్త్రంలో ఏముంది?**

స. నిరుక్తమనే శాస్త్రంలో ఋషులను గురించి ఇట్లా ఉంది. ధర్మములు సాక్షాత్కరించిన వారు ఋషులు అయ్యారు. వారు తమ శిష్యులకు ఉపదేశ రూపముగా ఈ

# 6. ప్రస్థానత్రయం, ఉపనిషత్తులు

**46. ప్ర. ప్రస్థానం అంటే ఏమిటి ?**

స. ప్రస్థానం అంటే ప్రయాణం అని అర్థం.

**47. ప్ర. ప్రస్థానత్రయం అని వేటిని అంటారు ?**

స. 1. ఉపనిషత్తులు, 2. బ్రహ్మ సూత్రాలు, 3. భగవద్గీత ఈ మూడింటిని కలిపి ప్రస్థానత్రయం అంటారు. ప్రధానమైన మూడు మతాలకు, అంటే, ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతాలకు ఆధారం ఈ ప్రస్థానత్రయమే.

**48. ప్ర. వేదాంతములు అని వేటిని పిలుస్తారు ?**

స. సామాన్యంగా ఉపనిషత్తులు వేదాలకు చివరి భాగాల్లో ఉంటాయి. అందుచేత ఉపనిషత్తులను వేదాంతములు అంటారు.

**49. ప్ర. ఉపనిషత్తులు అంటే ఏమిటి?**

స. 1. జన్మ రాహిత్యానికి, లేక, మోక్ష ప్రాప్తికి ఉపయోగించే మంత్రవాక్య సముదాయాన్ని ఉపనిషత్తులంటారు.

2. ఆత్మజ్ఞానము అని ఒక అర్థము. ఆత్మజ్ఞానాన్ని ఉపదేశించే గురువునకు సమీపముగా ఉండుట అని ఇంకొక అర్థము.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vedasastrala+Samkshipta+Parichayam+Revised**

* * *